


VARTHAA SAKSHAMU
RNI.Title Code: APTEL/25/A5153

# వార్త సాక్ష్యం

తెలుగు దిన పత్రిక

Editor : SAGINALA RAVI KUMAR

హైదరాబాద్, విజయవాడ | సంపుటి : 01 | సంచిక : 50 | సోమవారం 20 జూలై 2026 | పేజీలు : 8 | వెల : 2/-

## కస్తూరిబా పాఠశాలల్లో ప్రభుత్వానికి చెడ్డ పేరు వచ్చేలా టీచర్ల ప్రవర్తన

-గోరింటాకు తెచ్చిన తంటా
-రచ్చ రచ్చ జరిగిన కస్తూర్బా పాఠశాల సమస్యలు
-ఉపాధ్యాయుల నిర్లక్ష్యంతో అటకెక్కుతున్న పేద విద్యార్థుల చదువులు

ఆత్మకూరు జులై 19 వార్త సాక్ష్యం




నంద్యాల జిల్లా నందికొట్కూరు నియోజకవర్గం కొత్తపల్లి మండల కేంద్రంలో కేజీవీబి బాలికల పాఠశాల పై నాలుగు రోజుల నుండి సోషల్ మీడియాలో పురుగులు పట్టిన భోజనం పెడుతున్నారు అంటూ వార్తలు వైరల్ గా మారాయి. ఈ విషయంపై స్పందించిన జిల్లా విద్యాశాఖ అధికారి జనార్దన్ రెడ్డి పాఠశాలకు చేరుకొని విద్యార్థినులను విచారించారు. అయితే భోజనం విషయంలో ఎలాంటి పురుగులు రాలేదని గత మూడు నాలుగు నెలల క్రితం సాయంత్రం స్నాక్స్ గా ఇచ్చిన బటానీలలో ఒకరికి ఇద్దరికీ చిన్న పురుగు కనిపించినట్లు డీఈవో కు విద్యార్థులు తెలిపారు. కాంటాక్ట్ బేసిక్ పై పనిచేసే ఓ మహిళ వంట మనిషి విద్యార్థినిల పట్ల దురుసుగా ప్రవర్తిస్తున్నట్లు డీఈవో దృష్టికి తీసుకువచ్చారు. సంబంధిత మహిళపై చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు.

-ఇద్దరు టీచర్ల మధ్య ఆదిపత్య పోరు,మనస్పర్ధల వల్ల పాఠశాలపై తీవ్ర ఆరోపణలు వస్తున్నట్లు మండలంలో తీవ్ర చర్చ

గత కొన్ని రోజుల నుండి సోషల్ మీడియా వేదికగా కేజీవీబి కొత్తపల్లి స్కూలు పై విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనాలు పెట్టడం లేదని, పురుగులు పడ్డ అన్నం పెడుతున్నారని, చికెన్ తక్కువగా ఇస్తున్నారు అంటూ కొందరు విద్యార్థులు చేసిన ఆరోపణలు తీవ్ర కలకలం రేపాయి. అయితే ఈ ఆరోపణల వెనుక పాఠశాలలో పనిచేసే ఇద్దరు టీచర్లు ఒకరికి ఒకరు సరిపోక పోవడం వల్లే పాఠశాలకు చెడ్డపేరు వస్తుందని సమాచారం .. స్కూల్లోని ఒక టీచర్కు సరిపోకపోవడం వల్లే ఎన్నో ఏళ్లుగా తిష్ట వేసిన మరో టీచర్ విద్యార్థునుల ద్వారా తప్పుడు సమాచారం బయటకు ఇస్తున్నారని చర్చించుకుంటున్నారు.ఈ విషయం స్థానిక విద్యాశాఖ అధికారులకు తెలిసి ఉపాధ్యాయులను మందలించడం కూడా జరిగిందని అయినా వారిలో ఎలాంటి మార్పు రావడంలేదని సదరు ఉపాధ్యాయులే చర్చించుకుంటున్నారు.

-టీచర్లపై చర్యలు తీసుకోవాలి

విద్యార్థులకు మంచి విద్యాబుద్ధులు అందించాల్సిన టీచర్లు లే విద్యార్థుల ద్వారా పాఠశాల పై తప్పుడు ప్రచారం చేయడం చేయించడం, పాఠశాలల్లోకి ఎవరికి సెల్ ఫోన్లు అనుమతి లేకపోయినా . కొందరు విద్యార్థినిలు గత కొన్ని రోజులుగా విద్యార్థి సంఘాల నాయకులకు ఫోన్లు చేస్తూ మాట్లాడుతున్నారు.ఆడియోలు సోషల్ మీడియాలో వైరల్ గా మారాయి. ఇంతకు వీరికి ఫోన్లు ఎవరిస్తున్నారు వీరిని పర్యవేక్షించాల్సిన టీచర్లు ఏం చేస్తున్నారన్నా ప్రశ్నలు తలెత్తుతున్నాయి.

-విద్యార్థులతో ఆటలాడుతున్న టీచర్లపై చర్యలేవి

డీఈఓ విచారణ చేసి రోజు కూలికి పనిచేసే వంటమనిషిపై చర్యలు తీసుకున్నారు గాని ఇంతటికీ కారణమైన టీచర్లపై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని స్థానికులు ప్రశ్నిస్తున్నారు వీరు చేసే తప్పులు ప్రభుత్వానికి చెడ్డ పేరు వచ్చేలాగా ఉన్నాయని, లక్షల్లో జీతాలు తీసుకుంటూ విద్యార్థినులకు పాఠాలు చెప్పాల్సింది పోయి ఇలా చిన్న వయసులోనే విద్యార్థినులను రెచ్చగొట్టే విధంగా తయారు చేయడం ఏంటి అని చర్చించుకుంటున్నారు.

-ఎన్నో ఏళ్లుగా ఒకే చోట తిష్ట వేసిన టీచర్లను బదిలీ చెయ్యాలి

ఈ పాఠశాలలో కొంతమంది టీచర్లు ఎన్నో ఏళ్లుగా ఇక్కడే పనిచేయడం వల్ల కొత్తగా వచ్చే టీచర్లతో సఖ్యత సరిపోవడం లేదని ఆధిపత్య పోరు నడుస్తుందని, ఎన్నో ఏళ్ల నుంచి తిష్ట వేసిన టీచర్లను బదిలీ చేసి పాఠశాలకు పూర్వ విభాగం తీసుకురావాలని స్థానిక ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

-కస్తూర్బా పాఠశాలలో గోరింటాకు తెచ్చిన తంట

కస్తూర్బా పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న ఓ టీచర్ విద్యార్థుల చేత రాత్రికి రాత్రి గోరింటాకు తెప్పించుకోవడంతో అసలు సమస్య మొదలైందని చెప్పవచ్చు నువ్వు రాత్రి ఇంటికి వెళ్లలేదు అంటూ విద్యార్థినిపై చిందులేసిన ఓ టీచర్ వెంటనే ఆ విద్యార్థిని మరో టీచర్ చెప్పింది అందుకు రాత్రి సమయంలో గోరింటాకు తీసుకురావడంతో అసలు కథ అప్పుడే ప్రారంభమై కేజీబీ పాఠశాలలో ఉమ్మడి జిల్లాలలో రచ్చ రచ్చగా కొనసాగింది చివరకు ఆ ఇద్దరు టీచర్లు అక్కడే తిష్ట వేయడంతో జిల్లా విద్యాశాఖ అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోక పోవడంతో సమస్య సర్దుమనిందని అధికారులందరూ ఊపిరి పీల్చుకున్నారు ఏదిఏమైనాప్పటికీ కస్తూర్బా పాఠశాలలో విద్యార్థులకు విద్యా బోధనలు అందించాల్సిన టీచర్లే గోరింటాకు కోసం కక్కుర్తి పడి చివరికి ప్రభుత్వానికి చెడ్డ పేరు తెచ్చే విధంగా ప్రవర్తిస్తున్న ఆ ఇద్దరి టీచర్లపై చర్యలు తీసుకుంటారా లేదా అనే విషయంపై వేచి చూద్దాం

## సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ చంద్రన్న వర్గంలో చేరిన అఖిల భారత రైతు కూలి సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కామ్రేడ్ బి . ఆనంద్



ఆత్మకూరు జూలై 19 వార్త సాక్ష్యం



అఖిల భారత రైతు కూలి సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కామ్రేడ్ బి .ఆనంద్ సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ చంద్రన్న వర్గంలో అధికారికంగా చేరారు. ఆదివారం వెలుగోడు పట్టణంలో నిర్వహి ంచిన కార్యక్రమంలో సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు కామ్రేడ్ రఫీ పార్టీ కండువా కప్పి ఆయనను సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్టీయూ జిల్లా నాయకులు పి. లజరాస్ పాల్గొని కామ్రేడ్ ఆనంద్కు అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా కామ్రేడ్ ఆనంద్ మాట్లాడుతూ, సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ వై.కె. వర్గం నంద్యాల జిల్లా కమిటీ అనుసరిస్తున్న విధివిధా నాలు, కార్యాచరణ పట్ల విభేదాల కారణంగా తాను ఆ పార్టీకి రాజీనామా చేసినట్లు తెలిపారు. విప్లవ రాజకీయాలను ప్రజా ఉద్యమాలతో ముడిపెట్టి ముందుకు తీసుకెళ్తున్న సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ చంద్రన్న వర్గం సిద్ధాంతాలు, పార్టీ విధానం తనను ఆకర్షించాయని, అందువల్ల ఆ సిద్ధాంతాన్ని అనుసరిస్తూ పార్టీలో చేరినట్లు వెల్లడించారు. రైతులు, వ్యవసాయ కార్మికులు, పేద ప్రజల సమస్యల పరిష్కారం కోసం పార్టీ ఆధ్వర్యంలో జరిగే ప్రజా పోరాటాల్లో చురుకుగా పాల్గొని పార్టీ బలోపేతానికి తన వంతు కృషి చేస్తానని అన్నారు. సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు కామ్రేడ్ రఫీ మాట్లాడుతూ, ప్రజా సమస్యల పరిష్కారానికి, రైతులు--కూలీలు ఎదుర్కొం టున్న సమస్యలపై మరింత విస్తృతంగా ఉద్యమాలు నిర్వహించి ప్రజల పక్షాన పోరాడతామని చెప్పారు.ఐఎఫ్టీయూ జిల్లా నాయకులు పి. లజరాస్ మాట్లాడుతూ, ప్రజా ఉద్యమాలను బలోపేతం చేసే ప్రతి ఒక్కరినీ పార్టీ ఆహ్వానిస్తుందని, కామ్రేడ్ ఆనంద్ చేరికతో కార్మిక, రైతు, కూలీ ఉద్యమాలకు కొత్త ఉత్సాహం వస్తుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఆనంతోపాటు అఖిల భారత రైతు కూలి సంఘం నాయకులు చాంద్ బాషా, రవి, నాగార్జున ముబారక్ , వెంకట ఐఎఫ్టియు నాయకులు శీను హరి విష్ణు నాయక్, మల్లికార్జున మరియు 50 మంది సభ్యులు కార్యకర్తలు, రైతు కూలి సంఘం సభ్యులు, ప్రజా సంఘాల ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## అల్లూరు గ్రామంలో టిడిపి పార్టీ నంద్యాల పార్లమెంటు ఇంచార్జి మాండ్రా శివానందరెడ్డి జన్మదిన వేడుకలు

-జన్మదిన వేడుకలకు హాజరైన రాష్ట్ర మంత్రివర్యులు బీసీ జనార్దన్ రెడ్డి,
-శ్రీశైలం నియోజకవర్గం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి



ఆత్మకూరు జులై 19 వార్త సాక్ష్యం



టిడిపి పార్టీ నంద్యాల పార్లమెంట్ ఇంచార్జి మాండ్ర శివానందరెడ్డి జన్మదిన వేడుకల సందర్భంగా ఆదివారం నందికొట్కూరు నియోజకవర్గంలోని అల్లూరు గ్రామంలో మాండ్ర శివానంద రెడ్డికి జన్మదిన వేడుకలు తెలిపేందుకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర భవనాలు, రోడ్ల శాఖ మంత్రివ ర్యులు బీసీ జనార్దన్ రెడ్డి, శ్రీశైలం నియోజకవర్గం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి,నంద్యాల జిల్లా టిడిపి పార్టీ అధ్యక్షురాలు పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి, గౌరు వెంకటరెడ్డి, లతోపాటు, నందికొ ట్కూరు ఎమ్మెల్యే గిత్త జయసూర్య హాజరై జన్మదిన వేడుకల సందర్భంగా మండ్ర శివానందరెడ్డి కి అభినందనలు తెలియజేశారు అల్లూరు గ్రామంలో పెద్ద ఎత్తున ప్రముఖుల సందడి నెలకొంది.

## రాయలసీమకు సేవ చేసే అదృష్టం, శక్తి ఇవ్వాలని ఆ దేవుళ్లను ప్రార్ధిస్తున్నా







-మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖరరెడ్డి.

కర్నూలు జులై 19 వార్త సాక్ష్యం

రాయలసీమకు సేవ చేసే అదృష్టం, ఎక్కువ శక్తి ఇవ్వాలని ఆ దేవుళ్లను ప్రార్థిస్తున్నానని రాయలసీమ ఉద్యమనేత, టీడీపీ సీనియర్ నాయకులు, మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖరరెడ్డి అన్నారు. ఆదివారం కర్నూలు టి.జి.వి. కళాక్షేత్రంలో రచయిత పత్తి ఓబులయ్య రచించిన "సీమ రైతు కన్నీటి వేత" పుస్తక ఆవిష్కరణ కార్యక్రమంలో రాయలసీమ ఉద్యమనేత, టీడీపీ సీనియర్ నాయకులు, మాజీ శాసనసభ్యులు బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా బైరెడ్డి రాజశేఖరరెడ్డి మాట్లాడుతూ రచయిత పత్తి. ఓబులయ్య రచించిన సీమ రైతు కన్నీటి వేత పుస్తకం ఆవిష్కరణ చేయడం, అది నాపేరుకు అంకితం చేయడం ఎంతో సంతోషాన్ని ఇచ్చిందని, రాయలసీమకు సేవ చేయడం అదృష్టంగా భావిస్తున్నానని అన్నారు. రైతుల కష్టాలు, సీమ ప్రాంత ప్రజల సమస్యలు సమాజానికి తెలియజేసే ఇటువంటి రచనలు మరింత అవగాహన కల్పిస్తాయని పేర్కొన్నారు. రైతు సంక్షేమం, సీమ అభివృద్ధి పట్ల తమ కట్టుబాటు ఎల్లప్పుడూ కొనసాగుతుందన్నారు. పత్తి. ఓబుళపతి రచయితగా, కవిగా, పౌరాణిక కళాకారుడుగా, సాహిత్యంలో ఎంతో అనుభవం ఉందని, రాబోవు రాయలసీమ తరానికి, యువతకు మేలు చేసేవి, చైతన్య కలిగించే మరిన్ని పుస్తకాలు, పాటలు అవసరం అని బైరెడ్డి అన్నారు. కర్నూలు టి. జి. వి కళాక్షేత్రం ద్వారా భవిష్యత్ కళాకారులు తయారు కావాలని, ఇప్పటికే ఎన్నో అవార్డులు వచ్చాయని, మరిన్ని రావాలని బైరెడ్డి రాజశేఖరరెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు. మాజీ ఎంపీ, రాయలసీమ ఉద్యమ నాయకులు టి. జి. వెంకటేష్ సమక్షంలో రచయిత పత్తి. ఓబుళపతి రచించిన సీమ రైతు కన్నీటి వేత పుస్తకం తనకు అంకితం ఇవ్వడం ఆనందంగా ఉందన్నారు. రాయలసీమ యువత కోసం తాను కొత్త ప్రాజెక్టు నెలకొల్పి అన్ని రంగాల్లో రాయలసీమ ఉద్యమం బలోపేతం చేసి రాయలసీమకు నీళ్లు, నిధులు, నియమకాలు, సమాన వాటా సాధించేలా మా కొత్త ప్రాజెక్టు లక్ష్యంమని బైరెడ్డి రాజశేఖరరెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న కళాకారులు, రచయితలు, కవులను, రాయలసీమ ఉద్యమకారులను బైరెడ్డి రాజశేఖరరెడ్డి అభినందించారు.

VARTHAA SAKSHAMU
వార్త సాక్ష్యం
తెలుగు దిన పత్రిక
Editor : SAGINALA RAVI KUMAR



# ఏలూరు జిల్లాలో- మాలమహానాడు ఐకమత్యంతో హక్కులను సాధించుకుందాం





-1950 ప్రెసిడెన్షియల్ ఆర్డర్ రద్దు చేయాలి
-కాపుల వీధి లో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం పెట్టి
-మా జాతి మనుసులని గెలుచుకున్న నాయకుడు
-కాపు ఉద్యమ నేత మాజీ మంత్రీవర్యులు ముద్రగడ పద్మనాథంకు నివాళులు అర్పించిన నాయకులు.
-ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ నిధులు 100% దళితులకే ఖర్చు పెట్టాలని పిలుపు.
-మాలమహానాడు రాష్ట్ర అధ్యక్షుడు నల్లి రాజేష్ డిమాండ్.

విజయవాడ జులై 19 వార్త సాక్ష్యం

ఏలూరు నగరంలో ఆదివారం మాలమహానాడు ఆధ్వర్యంలో జిల్లా సమావేశం ఘనంగా జరిగింది.ఈ సమావేశానికి మాలమహానాడు రాష్ట్ర అధ్యక్షులు నల్లి రాజేష్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. సమావేశం ప్రారంభంలో ఇటీవల మరణించిన కాపు ఉద్యమ నేత, మాజీ మంత్రి ముద్రగడ పద్మనాభం చిత్రప టానికి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించారు. ఆయన సేవలను స్మరించుకున్నారు. అనంతరం ఏర్పాటుచేసిన సమావేశంలో మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు మాట్లాడుతూ రాష్ట్రంలో దళిత క్రైస్తవులకు తీవ్ర అన్యాయం జరుగుతోందని నల్లి రాజేష్ మండిపడ్డారు. 1950 ప్రెసిడెన్షియల్ ఆర్డర్ ను వెంటనే రద్దు చేయాలి. మతం మారినంత మాత్రాన దళితులకు రావాల్సిన రిజర్వేషన్లు, హక్కులు కాదనడం సరికాదు" అని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు.ఏ ప్రభుత్వం వచ్చినా ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ నిధులను దారి మళ్లిస్తున్నారని నల్లి రాజేష్ విమర్శిం చారు. సబ్ ప్లాన్ నిధులు 100 శాతం ఎస్సీ, ఎస్టీల అభివృద్ధికే ఖర్చు పెట్టాలి. దీనిపై ప్రభుత్వం శ్వేతపత్రం విడుదల చేయాలి" అని ఆయన డిమాండ్ చేశారు. రాష్ట్రంలో దళితులపై జరుగుతున్న దాడులు ఆందోళన కలిగిస్తున్నాయని ఆయన అన్నారు. "దళితులపై దాడులు చేసే వారిని కఠినంగా శిక్షించాలి. ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలి" అని పేర్కొన్నారు. మాల మహాసేన వ్యవస్థాపక అధ్యక్షులు అలగా రవికుమార్ మాట్లాడు తూ రాష్ట్రంలో ఉన్న దళితులు నాయకులు అందరూ కలిసి మన సమస్యల మీద పోరాడుదాం అని పిలుపునిచ్చారు.

-ఏలూరు జిల్లా నూతన కార్యవర్గం ఎన్నిక

ఈ సమావేశంలో ఏలూరు జిల్లా మాలమహానాడు నూతన కార్యవర్గాన్ని నాయకులు ఎన్నుకున్నారు. మాల మహానాడు ఏలూరు జిల్లా అధ్యక్షులుగా బోరుగడ్డ కిషోర్ ను, రాష్ట్ర యువజన ఆర్గనైజింగ్ కార్యదర్శిగా సుంకర రాజేష్ ను, జిల్లా యువజన అధ్యక్షులుగా రామాల ఆనంద్ ను, రాష్ట్ర కార్యదర్శిగా పీతల కృష్ణ మూర్తి, ఏలూరు పార్లమెంటరీ నియోజకవర్గం అధ్యక్షులు జంగం వెంకటరత్నం, ఏలూరు మండల అధ్యక్షులుగా మాతంగి సంగీత్ రామ్, ఏలూరు డివిజన్ అధ్యక్షులుగా కర్ర చందు, ఏలూరు టౌన్ అధ్యక్షులుగా పయ్యావుల కళ్యాణ్, కైకలూరు నియోజకవర్గం అధ్యక్షులుగా యాళ్ల దాసు, కలిదిండి మండల అధ్యక్షులుగా తాటి చిన్న, ఎన్నుకున్నారు. జిల్లాలో సంఘాన్ని మరింత బలోపేతం చేసి, దళితుల సమస్యలపై పోరాడతామని నూతన కార్యవర్గ సభ్యులు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాల మహాసేన అధ్యక్షుడు అలగ రవికుమార్, రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి గుండే నగేష్, ఏలూరు జిల్లా మహిళా అధ్యక్షురాలు వెలగపల్లి బేబి సరోజినీ ,తొర్లపాటి శ్రీనివాస్, విప్పర్తి ప్రభాకర్, రొక్కాల నాగరాజు, మణుగూరు మాజీ సర్పంచ్ మనగాటి సీతారత్నం వెంపల రాజు, సింగవరపు మనోజ్, మర్రే సామ్యూల్ సరిళ్ళ రఘు, చాబత్తుల రవి, చమళ్ళమూడి రాము, మత్తే కృపావరం గుదే నవీన, సుంకర ప్రభు,మొనగాటి ఆనంద్,జిల్లా నలుమూలల నుంచి పలువురు మాలమహానాడు నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# అన్నదాన కార్యక్రమానికి విరాళం



శ్రీశైలం జులై 19 వార్త సాక్ష్యం

శ్రీశైలం పుణ్యక్షేత్రంలో ఇతర రాష్ట్రాల నుంచి వచ్చే భక్తాదులకు ఉచితంగా అందించే అన్నదాన కార్యక్రమానికి ఆదివారం విరాళంగా పి. మంగేశ్వరి, హైదరాబాద్ చెందిన కుటుంబ సభ్యులు అన్నప్రసాద వితరణ పథకానికి రూ. 1,00,011 /- లను అందజేశారు. ఈ మొత్తాన్ని పర్యవేక్షకులు కె. శివప్రసాదుకు అందజేశారు. దాతకు తగు రశీదు, ప్రసాదాలు, శేషవస్త్రం అందించి ఆలయ సంప్రదాయంగా విరాళం అందించిన దాతలను మల్లికార్జున స్వామి భ్రమరాంబిక దేవి ఆశీస్సులు ఉండాలని వేద పండితులు ఆశీర్వదించారు.

# అక్రమ ఇసుక ట్రాక్టర్లు సీజ్



పాపన్నపేట, జూలై 19వార్త సాక్ష్యం



మండలంలోని కొత్తపల్లి గ్రామ శివారులో మంజీరా నది నుంచి అక్రమంగా ఇసుక తరలిస్తున్నారని సమాచారం రావడంతో ఆదివారం సిబ్బందితో కలిసి వెళ్లి చూడగా ఇసుక లోడ్ కలిగిన 3ట్రాక్టర్లు, ఇసుక తరలించేందుకు ప్రయత్నించిన మరో 6ట్రాక్టర్లను పట్టుకుని ఠాణాకు తరలించినట్లు ఎస్సై శ్రీనివాస్ గౌడ్ తెలిపారు.ట్రాక్టర్ లను సీజ్ చేసి వారిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై పేర్కొన్నారు.మండలంలో మంజీరా నది, చెరువుల నుండి అక్రమంగా ఇసుకను తరలిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఎక్కడైనా అక్రమంగా ఇసుక రవాణా చేస్తే ప్రజలు పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు.

# దేశంలో విద్యా వ్యవస్థను భ్రష్టు పట్టించిన బిజెపి నరేంద్ర మోడీ ప్రభుత్వం తక్షణమే రాజీనామా చెయ్యాలి

-దళిత బహుజన పార్టీ జాతీయ అధ్యక్షులు సుప్రీంకోర్టు న్యాయవాది కృష్ణ డిమాండ్

హైదరాబాద్ జులై 19 వార్త సాక్ష్యం




దేశంలో విద్యావ్యవస్థను భ్రష్టు పట్టించిన నరేంద్ర మోడీ ప్రభుత్వం తక్షణమే రాజీనామా చేయాలని దళిత బహుజన పార్టీ జాతీయ అధ్యక్షులు సుప్రీంకోర్టు న్యాయవాది కృష్ణ డిమాండ్ చేశారు ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ 2014 నుండి నేటి వరకు దేశంలో జాతీయ స్థాయిలో జరిగిన అన్ని పరీక్షల నిర్వహణ ప్రధానంగా నీట్ ప్రవేశ పరీక్షలో జరిగిన లీకేజీలు సీబీఎస్ఈ లో జరిగిన అవినీతి అక్రమాలు యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ లో జరిగిన అవినీతి అక్రమాలు ఆర్ఆర్బి ఆర్ఆర్బి, బ్యాంకు పరీక్షలు ఉన్న మిలటరీ రంగంలో ఉన్న ఉద్యోగ పరీక్షలు అన్నీ కూడా అవినీతి అక్రమాలకు పాల్పడ్డారని బాధ్యత వహించి దేశ ప్రధాని నరేంద్ర మోడీ తన పదవికి రాజీనామా చేయాల్సిందేనని భారత పౌర సమాజానికి బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. బిజెపి నేతృత్వంలో జరిగిన పరీక్ష లీకేజీలపై కేంద్రంగా ఢిల్లీలోని జనతా పార్టీ ఆధ్వర్యంలో ఆ పార్టీ చీఫ్ ఆ విజిట్ దీప్ కే నేతృత్వంలో జరుగుతున్న ప్రజా పోరాటాలకు జరుగు తున్న ప్రజా పోరాటాలకు దళిత బహుజన పార్టీ సంపూర్ణ మద్దతిస్తుందన్నారు. గతంలో కేంద్ర విద్యా శాఖ మంత్రి రాజీనామా కోరడం జరిగిందని ప్రస్తుతం మోడీ నేతృత్వంలో ఉన్న యూనియన్ గవర్నమెంట్ మంత్రిమండలి అంతాలలో పూర్తిగా అవినీతి అక్రమాల్లో కోల్పోయారని ఆరోపించారు భారత రాజ్యాంగాన్ని పక్కనపెట్టి రాజ్యాంగాన్ని అమలుపరుస్తున్నారని వ్యక్తం చేశారు. మోడీ ఈ దేశానికి చేసింది ఏమి లేదని లేదన్నారు అన్ని రంగాలలో భారత్ పరువు పోయిందని, ప్రధాని మోడీ మంత్రి మండలి చూసి ప్రపంచ దేశాలు నవ్వుకుంటున్నాయని అన్నారు దేశంలోని రాజ్యాంగ వ్యవస్థలన్నీ ఆర్ఎస్ఎస్ గుప్పిట్లో పెట్టుకుని దేశ భవిష్యత్తుని సర్వనాశనం చేస్తున్నారని భారతదేశానికి విదేశీ శక్తుల నుండి ప్రమాదం లేదని ఆర్ఎస్ఎస్ బిజెపితోనే అత్యంత ప్రమాదమని హెచ్చరించారు. అంబేద్కర్ రాజ్యాంగాన్ని ధ్వంసం చేయాలని బిజెపి ఎంపీలు ఎమ్మెల్యేలు బహిరంగంగా హెచ్చరిస్తు న్నారని, ప్రజా వోట్ తో కాకుండా ఈవీఎంల ట్యాంపరింగ్ తో పార్లమెంటును కబ్జా చేశారని ఆరోపించారు. ఇలాంటి దేశద్రోహుల బిజెపి మోడీష క్రిమినల్ మాఫియా రాజ్యాన్ని బొంద పెట్టకపోతే భారతీయ పౌర సమాజానికి భవిష్యత్తు లేదని సామాజిక బానిసత్వం తప్పదని హెచ్చరించారు. ఇలాంటి దయనీయ పరిస్థితుల్లో మోదీశా సర్కార్ హటావో దేశ్ బచావో నినాదంతో యావత్తు పౌర సమాజం ఎన్డీఏ ప్రభుత్వం పై తిరుగుబాటు చేయాలని పిలుపునిచ్చారు. మోడీ షా ప్రభుత్వ చర్యలకు వ్యతిరేకంగా నేడు కాక్రోచ్ జనతా పార్టీ మరియు ఇతర ప్రజాస్వామికా శక్తుల సోషలిస్ట్ కమ్యూనిస్టు విప్లవ శక్తుల ఆధ్వర్యంలో నిర్వహించే చలో పార్లమెంట్ ముట్టడి కార్యక్రమానికి దళిత బహుజన పార్టీ శ్రేణులు పాల్గొంటారని స్పష్టం చేశారు. సర్ పేరుతో దళితులు ముస్లింలు ముస్లింలు క్రైస్తవులు బౌద్ధులు సిక్కులు మతాల ఓట్లను తీసేసే కుట్ర భారత ఎన్నికల కమిషన్ ద్వారా మోడీ ప్రభుత్వం చేయడం అత్యంత దేశ ద్రోహం అన్నారు.ఈ సమావేశంలో తెలంగాణ రాష్ట్ర కోఆర్డినేటర్ బి.ధర్మరాజుగౌడ్, పార్టీ రాష్ట్ర కార్యదర్శి పి మోహన్ రావు, దళిత బహుజన స్టూడెంట్ ఫెడరేషన్ తెలంగాణ రాష్ట్ర కోఆర్డినేటర్ గణేష్, మాల మహానాడు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా మాండ్ర శివానందరెడ్డి జన్మదిన వేడుకలు





-నందికొట్కూరు ఎమ్మెల్యే గిత్త జయసూర్య తో పాటు పోలీస్ అధికారులు వేడుకలకు హాజరు

నందికొట్కూరు జులై 19 వార్త సాక్ష్యం

టిడిపి నంద్యాల పార్లమెంట్ ఇంచార్జి మాండ్ర శివానందరెడ్డి 66వ జన్మదిన వేడుకల సందర్భంగా ఆదివారం నందికొట్కూరు నియోజకవర్గం అల్లూరు గ్రామంలో మాండ్ర శివానందరెడ్డి నివాసంలో జన్మదిన వేడుకలను పెద్ద ఎత్తున నిర్వహించారు ఈ వేడుకలకు నందికొట్కూరు ఎమ్మెల్యే గిత్త జయసూర్య తోపాటు నందికొట్కూరు సర్కిల్ లోని పోలీస్ శాఖ అధికారులు సిఐలు ఎస్సైలు హాజరై మాండ్ర శివానంద రెడ్డికి కేక్ కట్ చేసి జన్మదిన వేడుకల శుభాకాంక్షలు తెలియజేశారు నియోజకవర్గంలో ప్రజలకు అధికారులకు అండగా ఉంటూ ప్రజా శ్రేయస్సు కోసం పాటుపడుతున్న మాండ్ర శివానం దరెడ్డి ఇలాంటి జన్మదిన వేడుకలు ఎన్నో జరుపు కోవాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ అధికారులు పలువురు ప్రముఖులు ఆశీర్వదించారు అల్లూరు గ్రామంలో పెద్ద ఎత్తున ప్రముఖుల సందడి నెలకొంది ఈ గ్రామానికి రాష్ట్ర మంత్రులు ఎమ్మెల్యేలు పోలీస్ శాఖ అధికారులు పెద్ద ఎత్తున హాజరై మాండ్ర శివానందరెడ్డి జన్మదిన వేడుకల వర్గ ప్రజలు అధికారులు ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో నందికొట్కూరు సర్కిల్ పోలీస్ శాఖ అధికారులు పలువురు ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

# ద్విచక్ర వాహనాన్ని లారీ ఢీ కొనడంతో వ్యక్తి మృతి

రాజేంద్రనగర్, జూలై 19 వార్త సాక్ష్యం



ద్విచక్ర వాహనాన్ని లారీ ఢీకొనడంతో వ్యక్తి మృతి చెందిన సంఘటన శంషాబాద్ ఆర్జిఐఏ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం గగన్ పహాడ్ ఫ్లైఓవర్ కింద బబ్లు చౌదరి(42) కార్మికుడు వెళుతుండగా వేగంగా లారీ ఢీ కొట్టింది. ద్విచక్ర వాహనదారుడిపై నుండి లారీ వెళ్లడంతో ద్విచక్ర వాహనదారుడు తీవ్ర గాయాల పాలయ్యాడు వెంటనే చికిత్స నిమిత్తం ఉస్మానియా ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ అక్కడ మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. లారీని నిర్లక్ష్యంగా నడిపిన వ్యక్తిని పోలీసులు అదుపు లోకి తీసుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.